R.V.R.& J.C. COLLEGE OF ENGINEERING
GUNTUR-19

1(A) ENGR. COY NCC

NCC UNIT - BOYS WING

# ARMY ATTACHMENT CAMP



# మది నిండా జాతీయతాభావం

**ఆర్మీ శిక్షణ శిబిరంలో ఎన్‌సీసీ క్యాడెట్లు**

ఎస్వీఎన్ కాలనీ, న్యూస్‌టుడే

**స**రిహద్దుల్లో ఎముకలు గడ్డకట్టే చలిలో కాపలా కాస్తూ దేశాన్ని రక్షించే సేవా కార్యక్రమంలో పాల్గొనాంటే ఉన్నత వ్యక్తిత్వం అవసరం. ముందుగా మనసు నిండా భారతీయుడనే జాతీయతాభావాన్ని నింపుకోవాలి. ఇలాంటి లక్షణాలను ఎన్‌సీసీ క్యాడెట్లలో పెంపొందించేందుకు దేశ వ్యాప్తంగా ఆర్మ్‌డ్ ఎటాచ్‌మెంట్ పేరుతో శిబిరాలు నిర్వహిస్తారు. ఈ శిబిరాల్లో క్యాడెట్లు సైనికులతో కలిసి 12 రోజుల పాటు ఉంటారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లిలోని 2 లాన్సర్స్ నిర్వహించిన ఆర్మ్‌డ్ అటాచ్‌మెంట్ శిబిరం జులై నెలలో జరిగింది. ఈ శిబిరానికి గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ నుంచి వివిధ కళాశాలలకు చెందిన 35 మంది క్యాడెట్లు హాజరయ్యారు. ఈ శిబిరంలో యుద్ధ ట్యాంకర్లు, సైనికుల రోజువారీ విధులు, ఆయుధాలను ఉపయోగించే విధానం, శత్రుమూకల దాడులను ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన వ్యూహాలకు సంబంధించిన మెలకువలను ఎన్‌సీసీ క్యాడెట్లు గ్రహించారు.



క్యాడెట్లకు యుద్ధ ట్యాంకు గురించి వివరిస్తున్న ఆర్మీ అధికారులు

## సమయపాలన నచ్చింది: ఎస్.కె.ఫరూక్ ఆలీ, రెహమత్ పాషా, చౌడవరం



**ఆర్వీ**ఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాం. ఈ ఏడాది 'బి' సర్టిఫికెట్‌లో ఉత్తర్ణత సాధించి 'సి' సర్టిఫికెట్‌కు సిద్ధమవుతున్నాం. యుద్ధ ట్యాంకర్ల గురించి, ఆర్మీ అధికారుల బాధ్యతలు ఎంత కష్టంగా ఉంటాయో గ్రహించాను. ముఖ్యంగా వారి సమయపాలన ఎంతో నచ్చింది. సైన్యంలో ఉపయోగించే ఆయుధాల తీరు తెన్నులను నేరుగా చూడటంతో ఒళ్లు గగుర్పొడిచింది. సరిహద్దుల్లో శత్రువులు కొండ ప్రాంతాల్లో ఉంటారు. అటువంటి చోట్ల బాధ్యతలు నిర్వహించడం ఎంతో కష్టం. అనుక్షణం అప్రమత్తంగా ఉండటం ఎంతో అవసరమని తెలుసుకున్నాం.